ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ కామారెడ్డి




ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ శాఖలపై

# కలెక్టర్ సమీక్ష



కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ శాఖలపై కలెక్టర్ సమీక్ష వసతి గృహాలు, గురుకులాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి – కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగాఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు చేపట్టిన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, సంక్షేమ వారోత్సవాల్లో

మళ్లీ మొదలైన అదనపు

# తరుగు లొల్లి

ప్రతి ఏటా రైతులకు తప్పని అదనపు తరుగు తిప్పలు

అధికారులు పర్యవేక్షించి ఆదుకోవాలని అన్నదాతలు వేడుకోలు



బీర్కూర్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 22 అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి అన్న చందంగా తయారైంది అన్నదాతల పరిస్థితి. ఆరుగాలంశ్రమించి పంట పండిస్తున్న రైతులకు ధాన్యం అమ్మడంలో సైతం ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం రైతులకు మద్దతు ధరను అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో రైతులకు దళారుల బెడద తప్పిన పలువురు మిల్లర్లు

ఆర్టీసీ కార్మికుల సమ్మె శాంతియుతంగా

# నిర్వహించాలి

– ప్రజా అశాంతికి కారణమైతే కఠిన చర్యలు తప్పవు– జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 22. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో చట్టం మరియు శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యమని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు. సమ్మె అనేది ప్రజాస్వామ్య హక్కు అయినప్పటికీ, అది పూర్తిగా శాంతియుత వాతావరణంలోనే నిర్వహించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజల రోజువారీ జీవనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.



ఫరీద్‌పేట్ గ్రామ పంచాయతీలో

# అక్రమాల ఆరోపణలు

– తీర్మానాలు లేకుండా నిధుల వినియోగం –ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి వినతి



# ఫరీద్‌పేట్ గ్రామ పంచాయతీలో అక్రమాల ఆరోపణలు

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 22. (ప్రజాజ్యోతి)

పాల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామపంచాయతీలో నిధుల వినియోగంపై తీవ్రమైన అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.

గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని కలిసి సర్పంచ్ జీడిపల్లి నర్సింహా రెడ్డి పై ఫిర్యాదు చేశారు.

వార్డ్ మెంబర్ల ఆరోపణల ప్రకారం గ్రామపంచాయతీ నిధులు ఎలాంటి తీర్మానాలు లేకుండా వినియోగించబడుతున్నాయి. బాడీ మీటింగ్‌లు నిర్వహించకుండా ఖర్చులు చేస్తున్నారని తెలిపారు. వార్డ్ మెంబర్లను పూర్తిగా పక్కన పెట్టి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు.పాత బిల్లులు చెల్లించకపోవడం, పని చేసిన వారికి డబ్బులు ఇవ్వకపోవడం జరుగుతుండగా, ఎంపిక చేసుకుని కొంతమందికి మాత్రమే చెల్లింపులు చేస్తున్నారని తెలిపారు. ఇది పారదర్శకతకు విరుద్ధమని వార్డ్ సభ్యులు పేర్కొన్నారు.సర్పంచ్ 22-12-2025న పదవిలోకి వచ్చినప్పటికీ, 2023 డిసెంబర్ మరియు 2024 ఆగస్టు కాలానికి చెందిన పనులకు రూ.2,67,327 బిల్లులు డ్రా చేసినట్లు ఆరోపించారు. పదవిలోకి రాకముందు పనులకు బిల్లులు ఎలా తీసుకుంటారన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

పాత బకాయిలు చెల్లించాలని అడిగినప్పుడు సర్పంచ్ అవమానకరంగా మాట్లాడినట్లు వార్డ్ మెంబర్లు తెలిపారు. ప్రజల డబ్బును వ్యక్తిగతంగా భావిస్తున్నట్లు వ్యాఖ్యానించారని ఆరోపించారు.

ఇంకా బి.ఆర్.ఎస్ ప్రభుత్వ కాలంలో వైస్ ఎంపీపీ, ఇంచార్జి ఎంపీపీగా పనిచేసిన సమయంలో కూడా అనేక అక్రమాలు జరిగినట్లు ఆరోపిస్తూ, ఆ కాలానికి సంబంధించిన వ్యవహారాలపై కూడా సమగ్ర విచారణ జరపాలని కోరారు.ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని వార్డ్ మెంబర్లు కోరారు.ఈ అంశం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ నిధుల వినియోగంలో పారదర్శకత అవసరమని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ శాఖలపై

# కలెక్టర్ సమీక్ష

భాగంగా వారం రోజుల కార్యాచరణ రూపొందించామని తెలిపారు.

మొదటి రోజు: జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, సంక్షేమ పాఠశాలలు, కళాశాలలు, కేజీబీవీ లను మండల స్థాయి, డివిజన్ స్థాయి,జిల్లా స్థాయి అధికారులు విస్తృతంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజనం, మౌలిక సదుపాయాలను పరిశీలించారు.

రెండవ రోజు: వసతి గృహాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, ఆటల పోటీలు వంటి వివిధ రకములైన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో 5,009 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని కలెక్టర్ వెల్లడించారు.

మూడవ రోజు: వసతి గృహాలను ఇంజనీరింగ్ అధికారులు తనిఖీ చేసి, కావలసిన మైనర్ మరమ్మతులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. భవనాల లీకేజీలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.

సంక్షేమ వారంలో జరగబోయే మిగతా కార్యక్రమాలను నిర్దేశిత షెడ్యూల్



ప్రకారం పూర్తి చేసి, రోజువారీ నివేదికలను వెంట వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

సంక్షేమ హాస్టళ్లలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఇందులో ఎలాంటి అలసత్వం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో డిఎస్పిడిఓ, డిబిసిడిఓ, డిఈఓ, డిటిడబ్ల్యూఓ,డిపిఓ, ఈఈపిఆర్ మరియు బాన్సువాడ సిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహ..

ప్రజా జ్యోతి.బోధన్ ఏప్రిల్ 22..

నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్ రెంజల్ మండలంలోని బోర్గాన్ గ్రామాన్ని సందర్శించి ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో సందర్శించారు. కొనుగోలు ప్రక్రియపై రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, ఐకేపీ కమ్యూనిటీ కోఆర్డినేటర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లులకు తరలించిన వరి లారీలు/ట్రక్కుల సంఖ్య25, మిల్లుల వద్ద అన్‌లోడ్ చేసిన లారీలు,ట్రక్కుల సంఖ్య 25, ఓపిఎంఎస్ లో రూపొందించిన ట్రక్ షీట్లు11, మిల్లర్ లాగిన్‌లో ఆమోదించబడిన బిల్లులు 14 తదితర వివరాలు ఐకేపీ అధికారులు సబ్ కలెక్టర్ కు తెలిపారు. పీపీసీ నుండి పంపే ప్రతి ట్రక్కుకు తప్పనిసరిగా ట్రక్ షీట్ తయారు చేయాలని,పీపీసీ ఇన్‌చార్జ్, సెక్రటరీ రైస్ మిల్లులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, అన్‌లోడ్ చేసిన వెంటనే అంగీకార రసీదులు పొందేలా చూడాలని సబ్ కలెక్టర్ సూచించారు. అంగీకార రసీదులు వచ్చిన వెంటనే, బిల్లులను తయారు చేసి ఓపిఎంఎస్ అప్లికేషన్‌లో త్వరగా అప్లోడ్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అంగీకారాలను క్లియర్ చేయించేందుకు రైస్ మిల్లులతో నిరంతరం ఫాలోఅప్ చేసి, వాటిని ఆలస్యం లేకుండా డిఎంటిఎస్పి ఎస్ సి ఎల్ కు పంపాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో తాగునీరు అందుబాటులో ఉంచాలని అలాగే సన్‌స్ట్రోక్ నివారణ కోసం ఆశా వర్కర్ల సమన్వయంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినంతగా నిల్వ ఉంచాలని సూచించారు. తహసీల్దార్లు, పాక్స్ సీఈఓ లతో సమన్వయం చేసుకుని, రోజు వారీగా పీపీసీ వారీగా డేటాను నిర్వహించాలని, దీని ద్వారా సమర్థవంతమైన పర్యవేక్షణ మరియు పారదర్శకత సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.



## మళ్లీ మొదలైన అదనపు తరుగు లొల్లి

అదనపు తరుగు పేరుతో రైతులను దోచుకుంటూనే ఉన్నారు. బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలంలోని పలు మిల్లర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యంను అదనపు తరుగు తీయడంతో రైతులు నష్టపోతున్న వైనంపై ప్రత్యేక కథనం.

బరువు తగ్గిందనే సాకుతో...

బాన్సువాడ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా లారీలో బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలంలోని పలు మిల్లులకు వచ్చింది. ముఖ్యంగా బీర్కూర్, నస్రుల్లాబాద్, మిర్జాపూర్, బొమ్మన్దేవ్‌పల్లి తదితర గ్రామాల శివారులోని పలు మిల్లర్లు అదనపు తరగుతు తీసున్నట్లు పలువురు రైతులు ఆరోపించారు. ఈ విషయంలో రైతులు మిల్లర్లతో వాగ్వాదాలు సైతం చోటుచేసుకుంటూనే ఉన్నాయి. అయినా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి.

పర్యవేక్షిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి...

ప్రతిఏటా పలువురు మిల్లర్లు అదనపు తరుగు తీస్తున్నారని తెలుస్తుంది. ఈ విషయంలో అధికారులు పర్యవేక్షణ లోపం కనబడుతుంది. ఏదిఏమైనా ప్రస్తుతం మళ్లీ బరువు తక్కువగా వచ్చిందని అదనపు తరుగు తీస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ప్రజావాణి ఫిర్యాదు కు రెడీ అవుతున్న రైతన్నలు..

బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలంలో ప్రతిఏటా ధాన్యం అమ్మకంలో పలు మిల్లర్ల ఆగడాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. తమను అదనపు పేరుతో దోచుకుంటున్నారని గతంలో ఈ ఉమ్మడి బీర్కూర్ మండలంలోని పలు మిల్లర్లపై రైతులు ఆరోపణలు చేస్తూ ధర్నాలు, నిరసనలు సైతం చేశారు. ప్రస్తుతం అదే తీరులో రైతులను పలు మిల్లర్లు అదనపు తరుగు తీస్తుండటంతో ప్రజావాణిలో ఫిర్యాదులు చేసేందుకు రెడీ అవుతున్నారు.

10,010

ఆర్టీసీ కార్మికుల సమ్మె శాంతియుతంగా

# నిర్వహించాలి

జిల్లా ఎస్పీ ముఖ్య సూచనలు

సమ్మె కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవలు వినియోగించే ప్రజలు ఇబ్బందులు పడకుండా రవాణా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టబడింది.

ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లోకి వచ్చినా లేదా ఆర్టీసీ సిబ్బంది తిరిగి డ్యూటీలో చేరినా వారికి పూర్తి స్థాయి పోలీస్ రక్షణ కల్పించబడుతుంది. అదేవిధముగ విధులకు హాజరు అయ్యె వవారిని రాకుండా భయభ్రాంతులకు గురిచేసిన వారిపై 100% చట్టపరమైన కేసులు నమోదు చేయబడుతాయిబస్సుల రాకపోకలు జరిగే ప్రాంతాలు, డిపోలు, ముఖ్య కూడళ్లు మరియు బస్టాండ్ పరిసరాల్లో అదనపు పోలీస్ బందోబస్తు, నిరంతర పోలీస్ పర్యవేక్షణ ఏర్పాటు చేయబడింది.ఎవరైనా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించినా, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా, అధికారులపై దాడులకు పాల్పడినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడమె కాకుండ వారిపై శాఖ పరమైన చర్యల గురించి రిపోర్టులు పంపబడును. బుధవారం కామారెడ్డి బస్టాండ్ యందు నిలిచి ఉన్న బస్సు టైరు నుండి గాలి తీసివేసి ప్రభుత్వ ఆస్తికి నష్టపరిచి ప్రజా రవాణాకు భంగం కలిగించినారు. ఇట్టి సంఘటనలో పాల్గొన్న వారిపై ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం మరియు పోలీసు విధులను ఆటంకపరిచిన నేరాల కింద ఇప్పటికే కేసులు నమోదు చేయబడినవి. శాఖ పరమైన చర్యల గురించి రిపోర్టులు పంపబడును. ఇకపై కూడా ఎవరైనా అశాంతియుత పద్ధతులలో నిరసనలు తెలియజేస్తే వారిపై కచ్చితంగా కేసులు నమోదు చేయబడతాయి.కామారెడ్డి జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతియుత వాతావరణం కాపాడుట కొరకు ముమ్మర పెట్రోలింగ్, పోలీస్ పికెట్స్ మరియు పెట్రోలింగ్, సీసీటీవీ నిఘాలఏర్పాటు చేయడం జరిగింది.జిల్లా ప్రజలు, ఉద్యోగులు పోలీస్ శాఖకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# రైతు బిడ్డకు రాష్ట్ర స్థాయి గౌరవం

**రాజంపేట ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన రైతు కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థి శ్రీహర్షిత్ తన ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో మెరిశాడు. దేవునిపల్లి మైనారిటీ జూనియర్ నివాస విద్యాసంస్థలో జీవశాస్త్ర విభాగంలో చదువుతున్న హర్షిత్, ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో 440 మార్కులకు గాను 435 మార్కులు సాధించి రాష్ట్రంలో 5వ స్థానం పొందాడు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన హర్షిత్ పరిమిత వనరులతో కష్టపడి చదివి ఈ విజయాన్ని సాధించడం అభినందనీయమని జిల్లా అధికారులు, విద్యావేత్తలు ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారి యం. రాజేష్ చంద్ర హర్షిత్‌ను అభినందించారు. అతని కృషి, క్రమశిక్షణే ఈ స్థాయికి తీసుకువచ్చాయని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కష్టపడి చదివితే ఏదీ అసాధ్యం కాదని హర్షిత్ నిరూపించాడని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, చదువు భయం కాదు, భవిష్యత్తును మార్చే శక్తి అని తెలిపారు. ప్రతి విద్యార్థి హర్షిత్‌ను ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో లక్ష్యాలను సాధించాలని సూచించారు. శ్రీహర్షిత్ విజయం జిల్లాలోని విద్యార్థులందరికీ ప్రేరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## రేణుక ఎల్లమ్మ వార్షిక ఉత్సవాల్లో పాల్గొన్న షబ్బీర్ అలీ



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 22. (ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండలం సోమార్‌పేట గ్రామంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వార్షిక ఉత్సవాల్లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.

పండుగలు, జాతరలు మన సంస్కృతి సంప్రదాయాల ప్రతిబింబాలని, వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని, గ్రామీణ దేవాలయాల అభివృద్ధి ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుందని తెలిపారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు నర్సింగరావు, రమేష్ గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, నౌసి నాయక్, దేవరాజ్ గౌడ్, సుతారి రమేష్, తిరుమల గౌడ్, బల్యాల సుదర్శన్, ఐరెని నరసయ్య, రాజగౌడ్, గంప ప్రసాద్, గోనే శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చుక్కాపూర్ లక్ష్మీ నరసింహ ఆలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 22. (ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తి వాతావరణం నడుమ పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయ ఆవరణలో దాతల సహకారంతో నిర్మించిన కాలక్షేప (ఆశీర్వచన) మండపాన్ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారు. అలాగే భక్తుల నివాసార్థం నిర్మించిన గృహాల ప్రారంభోత్సవం నిర్వహించడంతో పాటు పలు కాటేజ్ పనులకు శంకుస్థాపన చేశారు. గత సంవత్సరం శంకుస్థాపన చేసిన పనులకు ఏడాది వ్యవధిలోనే ప్రారంభోత్సవం జరగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ పాత కమిటీ అధ్యక్షులు మరియు పాలకవర్గ సభ్యుల పదవీకాలాన్ని మరో మూడు సంవత్సరాల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా శనిగరం కమలాకర్ రెడ్డి కొనసాగుతుండగా, సభ్యులుగా బండారి యాదగిరి రెడ్డి, గట్టగోని రామ గౌడ్, కొత్త కాపు రాజారెడ్డి, పాత లక్ష్మీరాజ్యం, ఎర్రబోయిన దేవయ్య, కందాడి బాల్ రెడ్డి, కర్రోల్ల శంకర్ గౌడ్, నల్ల అంజయ్య, చింతల నర్సింలు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, చుక్కాపూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఎంతో మహిమగలదని, స్వామివారి అనుగ్రహంతోనే తనకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కలిగిందని తెలిపారు. మతభేదాలు లేకుండా భక్తి భావంతో సేవ చేయడం తన అదృష్టమని పేర్కొన్నారు. మండుతున్న ఎండల్లో కూడా భారీ సంఖ్యలో వచ్చిన భక్తులను స్వాగతిస్తూ, ఆలయానికి రోడ్డు మరియు విద్యుత్ సౌకర్యాలు కల్పించడం తనకు లభించిన భాగ్యమని అన్నారు.

చైర్మన్ కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి విశేషంగా జరిగిందని ప్రశంసిస్తూ, అందుకే ఆయనను తిరిగి చైర్మన్‌గా నియమించామని తెలిపారు. ప్రతి ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసిపోతుందని, కోరికలు కోరిన వారికి స్వామివారు వరప్రదుడిగా నిలుస్తారని అన్నారు.

భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు నర్సింగరావు, రమేష్ గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, నౌసిలాల్ నాయక్, దేవరాజ్ గౌడ్, సుతారి రమేష్, తిరుమల గౌడ్, బల్యాల సుదర్శన్, ఐరెని నరసయ్య, రాజగౌడ్, గంప ప్రసాద్, గోనే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం

**సదాశివనగర్, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి)**



సదాశివనగర్ మండల కేంద్రంలో నీటి సమస్య లేకుండా నూతన మోటర్ ను బిగింపజేసిన సర్పంచ్ వంకాయల శిరీష-రవి. సర్పంచ్ మాట్లాడుతూ 3 వ వార్డులో గత మూడు సంవత్సరాల నుంచి బిగిసిపోయిన మోటార్ ను తొలగించి నూతన మోటర్ వైర్ అమర్చడం జరిగింది కాలనీవాసులకు నీటి సమస్య లేకుండా గ్రామ పంచాయతీ తరపున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నీటి సమస్య తీర్చినందుకు కాలనీవాసులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహ ప్రవేశం ప్రారంభం..

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్22(ప్రజాజ్యోతి);**

నాగిరెడ్డిపేట్ మండలంలోని వెంకంపల్లి గ్రామంలో నిర్మాణం పూర్తి అయిన నూతన ఇందిరమ్మ ఇల్లును గ్రామా సర్పంచ్ జ్యోతి,స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన గృహ ప్రవేశాన్ని బుధవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇల్లు కట్టించి వారి కండ్లలో ఆనందం చూడాలని,స్వంత ఇంటి కల నిజం చేయాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణ పథకం విజయవంతంగా ముందుకు సాగుతోందనీ,రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. నూతన గృహ ప్రవేశం చేసిన మాటూరి రామవ్వకు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,సిడిసి డైరెక్టర్ పీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేంధర్ రెడ్డి,భూపాల్ రెడ్డి,సుభాకర్ రెడ్డి,గ్రామా అధ్యక్షుడు గోపాల్, పంచాయితీ కార్యదర్శి రజిత తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా విద్యార్థుల సైకిల్ ర్యాలీ

## పర్యావరణ పరిరక్షణపై చైతన్యం

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామం ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా చిన్న మల్లారెడ్డి గ్రామంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలో సైకిల్ ర్యాలీ నిర్వహించి పర్యావరణ సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించారు.ర్యాలీని పాఠశాల ప్రాంగణం నుంచి ప్రారంభించి గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా కొనసాగించారు. విద్యార్థులు సైకిళ్లపై ప్రయాణిస్తూ "పర్యావరణాన్ని రక్షిద్దాం", "చెట్లను నాటుదాం -- భూమిని కాపాడుదాం", "ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం", "శుభ్రమైన పర్యావరణం -- ఆరోగ్యకరమైన జీవితం" వంటి నినాదాలతో గ్రామ ప్రజలను చైతన్యపరిచారు. ఈ ర్యాలీ గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, భూమి మన జీవనాధారం అని, పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చెట్లను నాటడం, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి చిన్న చర్యలు కూడా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించడంలో కీలకమని వివరించారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే పర్యావరణంపై అవగాహన కలిగి ఉండటం ఎంతో సంతోషకరమని తెలిపారు.



ఉపాధ్యాయులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం విద్యాసంస్థల ప్రధాన బాధ్యతల్లో ఒకటని పేర్కొన్నారు. విద్యార్థులు పర్యావరణ హిత చర్యల్లో ముందుండాలని, ఇంటి వద్ద కూడా చెట్లు నాటాలని, స్వచ్ఛత పాటించాలని సూచించారు.

గ్రామ ప్రజలు కూడా ఈ ర్యాలీకి మంచి స్పందన తెలియజేసి విద్యార్థుల ప్రయత్నాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెరిగి, అందరూ కలిసి భూమిని కాపాడాల్సిన అవసరాన్ని గుర్తుచేసింది.

# రైతుల మొబైల్ నంబర్ అనుసంధానం పై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో రైతుల కోసం మొబైల్ నంబర్ అనుసంధానం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఈ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు రైతు సోదరులకు పలు ముఖ్య సూచనలు చేశారు.

రైతు భరోసా, పంట నమోదు, ఫార్మర్స్ రిజిస్ట్రీ మరియు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ వంటి సేవలను సులభంగా పొందాలంటే రైతులు తమ మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా అనుసంధానం చేయించుకోవాలని తెలిపారు. మొబైల్ నంబర్ అనుసంధానం లేకపోతే భవిష్యత్తులో ఎరువుల బుకింగ్ వంటి సాంకేతిక సేవలు అందుబాటులో ఉండవని వివరించారు.

ఇప్పటికే నమోదు చేసిన మొబైల్ నంబర్ తప్పుగా ఉన్నా లేదా అనుసంధానం కాలేదా అయితే, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ను సంప్రదించి వెంటనే సవరించుకోవచ్చని సూచించారు.

ఈ నేపథ్యంలో ఈ రోజు ఉదయం 10 గంటలకు ఇస్రోజీవాడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మొబైల్ నంబర్ లింక్ కార్యక్రమం నిర్వహించారు రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్ మరియు మొబైల్



ఫోన్‌తో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఇస్రోజీవాడి ఏఈఓ దేవేంద్ర, ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, మదనీ, నవీన్, అజీజ్, రాకేష్, రవి తదితరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సర్పంచ్‌పై పోలీసుల దాడి ఆరోపణలు - ఎస్పీకి ఫిర్యాదు

**రాజంపేట ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో రాజంపేట మండలం అర్గొండ గ్రామ సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి పై జరిగిన దాడి ఘటన బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరింది. తనపై భౌతిక దాడికి పాల్పడిన కానిస్టేబుళ్లు, దుర్భాషలాడిన సీఐపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచ్ విక్రాంత్ రెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రను కలిసి ఏడు పేజీలతో కూడిన సమగ్ర ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఐదు సంవత్సరాల బాలుడి హత్య కేసులో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ అర్గొండ గ్రామానికి చెందిన బాలుడి తండ్రి భాస్కర్ తరపున సర్పంచ్ విక్రాంత్ రెడ్డి కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కాల్ రికార్డింగ్ చేస్తున్నారని అనుమానించిన పోలీసులు సర్పంచ్ ఫోన్‌ను లాక్కొని, సీఐకి సమాచారం అందించారని తెలిపారు. అనంతరం "కాల్ రికార్డ్ చేస్తున్నాడు, వాడిని కూడా లోపల వేయండి" అని కానిస్టేబుల్ చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఎస్పీని కోరారు.




# అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు

## .ఎంపీడీవోనా? ఇంద్రమ్మ కమిటీనా లోపం?



**రాజంపేట ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అనర్హులకు ప్రాధాన్యం ఇచ్చారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. గ్రామానికి చెందిన సురేష్ (శ్రావణి భర్త)కు ఇప్పటికే ఆస్తులు, ఇళ్లు, వాహనాలు ఉండగా కూడా ఎల్-1 జాబితాలో చేర్చి ఇల్లు మంజూరు చేయడం వివాదాస్పదంగా మారింది. సురేష్‌కు ట్రాక్టర్, కారు ఉండటంతో పాటు పెట్రోల్ పంపు ఉన్న 10 గుంటల స్థలాన్ని అద్దెకు ఇచ్చి నెలకు సుమారు ?22 వేల ఆదాయం వస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా అతని పేరుపై వ్యవసాయ భూములు ఉండగా, అతని కుమారుడు శ్రీరామ్ తేజ పేరుపై కూడా ఇల్లు ఉన్నట్లు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వ్యక్తులను అర్హులుగా గుర్తించి ఇల్లు మంజూరు చేయడం ఎంతవరకు న్యాయం అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఎంపీడీవోకు బుధవారం వినతి పత్రం సమర్పించి, వెంటనే మంజూరును రద్దు చేసి అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించాలని కోరారు. ఈ ఘటనపై బీజేపీ నాయకులు ఇంద్రమ్మ కమిటీపై తీవ్రంగా ఖండిస్తూ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## ముదిరాజ్ నూతన కార్యవర్గం ఎన్నిక...



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్22(ప్రజాజ్యోతి);**

నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పేట్ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా రాజీపేట సంతోష్, ఉపాధ్యక్షులుగా కొర్పొతి శేఖర్,ప్రధాన కార్యదర్శిగా తిమ్మాయిపల్లి నిఖిల్, కోశాధికారిగా రాజీపేట యాదగిరి,సభ్యులుగా రాజీపేట సిద్దిరాములు,సూరేపల్లి రాజు,బెస్త శ్రీను, రాజీపేట శ్రీను, తిమ్మాయిపల్లి భూమయ్య,సర్దన సాయిబాబు,బూరుగుపల్లి బాలకృష్ణ, బొగ్గుల శంకర్, రాజీపేట నవీన్,రాజీపేట ప్రభు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ముఖ్య నేతలను మర్యాదపూర్వకంగా కలిసిన శైలేందర్

**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 22 :**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం పలువురు ముఖ్య నాయకులను మండలం లోని ఉప్లూర్ గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలందర్ తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ ను, యూనియన్ కో ఆపరేటివ్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు.సందర్భంగా మండలం లోని తాజా రాజకీయ పరిణామాలు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు మరియు ఇతర ముఖ్య అనుచరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్.

**రెంజల్, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో ని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు ప్రక్రియపై రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, ఐకేపీ కమ్యూనిటీ కోఆర్డినేటర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లులకు తరలించిన వరి లారీలు/ట్రక్కుల సంఖ్య25, మిల్లుల వద్ద అన్‌లోడ్ చేసిన లారీలు,ట్రక్కుల సంఖ్య 25, ఓపిఎంఎస్ లో రూపొందించిన ట్రక్ షీట్లు11, మిల్లర్ లాగిన్‌లో ఆమోదించబడిన బిల్లులు 14 తదితర వివరాలు ఐకేపీ అధికారులు సబ్ కలెక్టర్ కు తెలిపారు. పీపీసీ నుండి పంపే ప్రతి ట్రక్కుకు తప్పనిసరిగా ట్రక్ షీట్ తయారు చేయాలని,పీపీసీ ఇన్‌చార్జ్, సెక్రటరీ రైస్ మిల్లులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, అన్‌లోడ్ చేసిన వెంటనే అంగీకార రసీదులు పొందేలా చూడాలని సబ్ కలెక్టర్ సూచించారు. అంగీకార రసీదులు వచ్చిన వెంటనే, బిల్లులను తయారు చేసి ఓపిఎంఎస్ అప్లికేషన్‌లో త్వరగా అప్లోడ్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అంగీకారాలను క్లియర్ చేయించేందుకు రైస్ మిల్లులతో నిరంతరం ఫాలోఅప్ చేసి, వాటిని ఆలస్యం లేకుండా డిఎంటిఎస్సి ఎస్ సి ఎల్ కు పంపాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు తాగునీరు,



టెంట్లు,అందుబాటులో ఉంచాలని అలాగే సన్‌స్ట్రోక్ నివారణ కోసం ఆశా వర్కర్ల సమన్వయంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినంతగా నిల్వ ఉంచాలని సూచించారు. తహసీల్దార్లు, పాక్స్ సీఈఓ లతో సమన్వయం చేసుకుని, రోజు వారీగా పీపీసీ వారీగా డేటాను నిర్వహించాలని, దీని ద్వారా సమర్థవంతమైన పర్యవేక్షణ మరియు పారదర్శకత సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఏపీఎం మోహన్, సర్పంచ్, జ్యోతికార్తీక్ యాదవ్, సీసీ శ్యామల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్ర లోన్ ఇప్పిస్తామని మోసాలు

**కోటగిరి, ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి.**
కోటగిరి మండల కేంద్రంలోని ఒక వ్యక్తికి లోన్ అవకాశం వచ్చిందని అప్పు తీసుకుందామని ఉద్దేశంతో ఫేస్బుక్ లో వచ్చిన నంబర్స్ సంప్రదించగా మేము ముద్ర లోన్ ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి మీకు ఎలాంటి ఫీజు ఉండదు అని అంటారు తర్వాత ఇన్సూరెన్స్ పేరు చెప్పి ఇన్సూరెన్స్ కోసమని 10,000 చెప్తారు ఫస్ట్ తర్వాత పెద్ద మొత్తంలో ఉంది కాబట్టి మీ అమౌంట్ ఎక్కువగా ఉంది కనుక మళ్ళీ 17000 నుంచి 18 వేల రూపాయలు కట్టాలని కడితేనే మీకు లోన్ మంజూరు. అవుతుందని వాళ్ళు తెలియజేస్తున్నారు ఈ విధంగా ప్రజలను మోసం చేస్తున్నారు ఇలాంటి మోసపూరితమైన వార్తలను అడ్వర్టైజ్మెంట్లను ఫేస్బుక్లో ఇవ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆన్లైన్ మోసాలను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ వ్యక్తి ఏ రోజు ఫోన్పే ద్వారా 8950 రూపాయలు చెల్లించారు. అతను పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయగా 193 కి కాల్ చేయమన్నారు కాల్ లో సంప్రదించగా హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్ వాళ్ళు కేసును టేకప్ చేశారు వారికి పూర్తి సమాచారం అందించడం జరిగింది. ఈ మేరకు ఎట్టి పరిస్థితుల వలన పట్టుకొని ఇలాంటి మోసాలకు అట్టుకట్టలు వేస్తామని క్రైమ్ బ్రాంచ్ వాళ్ళు తెలియజేశారు ఇలాంటి మోసపూరితమైన ఏమైనా వస్తే 103 కి కాల్



भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

Tax Invoice VADDE NARSIMLU
Account No: XXXXXX6923

TaxInvoiceID1000366

DocumentDate
22-04-2026

Paymentmethod
Manual payment

TransactionID
7024069204376503-13993971

Product Type
Mudra Finance .

7,17,899 INR

Insurance Charges Reason This is bigger Amount.

- Dear Customer, your A/C XXXXXXXXX6923 credited for Rs 7,17,899.00/-
- Please note deposit by Transfer has been HOLD with Refno:RBI7082314110. Kindly pay (Insurance Charges) of Rs 9,999/- It's Refundable Amount.Thank You!-Mudra.

చేయాలని వాళ్లు సూచించారు. ఆన్లైన్ మోసాల పట్ల రోజుకు ఎంతో మంది బలైపోతున్నారు. లోన్ వస్తుందంటే ఆశగా ఉంటది. అందుకనే పోతే కొద్ది రూపాయలు పోతాయి కానీ లోను వస్తుందని నా లోన్ తీరిపోతుంది అని ఈఎంఐ కట్టుకోవచ్చని గేమ్ మాతో కొంతమంది అప్లై చేసుకుంటున్నారు అది అప్లై చేసుకోవద్దని నేను స్వయంగా తెలియజ?
20

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్.



**రెంజల్, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల చౌరస్తాలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సర్పంచ్ లచ్చావార్ సుహాసినినితిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేశీదుకు చలివేంద్రం ను ఏర్పాటు చెయ్యడం జరిగిందని, ఈ చలివెంద్రం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అని ఆమె పేర్కొన్నారు. అనంతరంమాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్ మాజీ సర్పంచ్ జావిదోద్దిన్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులను అభినందించారు. అనంతరం ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు నవీన్ మట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాల నుండి సేవా కార్యక్రమలు చేస్తున్నామని మండల ప్రజల కోసం రాబోయే రోజులలో ఫ్రెండ్స్ యూత్ తరుపున మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ,వెల్నెస్ హాస్పిటల్ యండి అసాద్ ఖాన్,నీలా మాజీ సర్పంచ్ రాఘవేందర్,బుజ్జి, గ్రామస్తులు కంఠం గంగారాం, జాడిసాయిలు, గోపి కృష్ణ,గంగాధర్, సాయిలు, అబ్బల్, రాము, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లో వాటర్ ట్యాంక్ వర్క్స్ ను తనిఖీ చేసిన బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా..



**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 22..**
నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని వాటర్ ట్యాంక్ వర్క్స్ ను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో తనిఖీ చేశారు. బుధవారం మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, డిఈ యోగేష్ లతో కలిసి సబ్ కలెక్టర్ వాటర్ వర్క్స్ ను తనిఖీ చేశారు. అమృత్ 2.0పథకంలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు వేసవికాలంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా వాటర్ ట్యాంక్ పనులను తొందరగా పూర్తి వార్డు ప్రజలకు నీటి సదుపాయం కల్పించాలన్నారు



# పోచారం ప్రాజెక్టును సందర్శించిన నిపుణుల బృందం...



**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్టును బుధవారం నిపుణుల బృందం సందర్శించి పరిశీలించినట్లు ఇరిగేషన్ డిఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా గత సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు పోచారం ప్రాజెక్టుకు పెద్ద గండిపడడంతో కేంద్ర బృందం విజయదేశాయ్ ఆధ్వర్యంలో ప్రాజెక్టును పరిశీలించి,రక్షణ చర్యలపై పలు సూచనలు చేసారని. ప్రాజెక్టు స్థిరీకరణ ఆయకట్టు,?? ఏరియా, హయ్యస్ట్ ఇన్?ఫ్లో ఇతరత్రా వివరాలను అడిగి తెలుసుకున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో 2021 రూపొందిన జలాశయ భద్రత చట్టం ప్రకారం పోచారం జలాశయంను నలుగురు సభ్యుల గల నిప్పుల బృందం జలాశయంను పూర్తిస్థాయిలో అన్నీ కోణాలలో పరిశీలించి సలహాలు సూచనలు స్వీకరించి నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందజేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిపుణుల బృందం సభ్యులు మురళీధర్, సత్యనారాయణ,యశవాణి,ఇరిగేషన్ ఏఈ అక్షయ్ పాల్గొన్నారు.

